# దేశప్రతిష్టకు క్రీడలు దోహదం

ఎంపీపీ మానుల శ్రీనివాస్

చేగుంట(తూప్రాన్): దేశ ప్రతిష్ట పెంపొందించేం దుకు క్రీడలు దోహదపడతాయని ఎంపీపీ మానుల శ్రీనివాస్ అన్నారు. చేగుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి వ్యక్తి నైపుణ్యానికి నిద ర్శనమన్నారు. విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణిస్తే జిల్లా, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు. చేగుంట పాఠశాల విద్యార్థులు క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని కితాబిచ్చారు. ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు జీఎంఆర్ సంస్థ సహకారం అందించడం గొప్పవిషయమన్నారు. క్రీడా దినోత్సవం సందర్భంగా అతిథులకు విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్‌తో గౌరవ వందనం సమర్పించారు. ఇక పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహు



చేగుంట పాఠశాలలో అతిథులకు క్రీడా వందనం చేస్తున్న క్రీడాకారులు

మతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ టీసీ వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కిషన్ రెడ్డి, జీఎంఆర్ ప్రతినిధులు బాలకృష్ణ, శ్రీనివాస్, తెలంగాణ ఫెన్సింగ్ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ గణే ష్, రవికుమార్, పీడీ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి
Fri, 30 August 2019
https://epaper.sakshi.com/c/43021115